నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023
RANGAREDDY
పేజీలు : 12 PAGES



మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాజీనగర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరినవారికి గులాబీ కండువాలు కప్పుతున్న మంత్రి సబితారెడ్డి

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌లో చిచ్చురేపిన రెండో జాబితా

మహేశ్వరం, ఇబ్రహీంపట్నంలలో అసమ్మతి రాగం

అభ్యర్థిత్వాలపై పునరాలోచించాలని కాంగ్రెస్ అధిష్టానానికి అసమ్మతి నేతల ఆల్టిమేటం

తమ అనుచరులతో సమాలోచనలు

టికెట్ దక్కని నేతల దారెటు ?

సెంటర్ స్ప్రెడ్‌లో..



## జిల్లా కాంగ్రెస్‌లో..

# అసమ్మతి గళం

రెండో జాబితా వెలువడిన తర్వాత రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌లో అసమ్మతి గళం వినిపిస్తున్నది. భంగపడిన నేతలు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు అధిష్టానం మహేశ్వరానికి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నానికి మల్‌రెడ్డి రంగారెడ్డి అభ్యర్థిత్వాలను ఖరారు చేసింది. చేవెళ్ల టికెట్‌ను భీం భరత్‌కు కేటాయించడంతో టికెట్ కోసం పోటీపడ్డ పీసీసీ సభ్యుడు రాచమల్ల సిద్దేశ్వర్ వ్యతిరేకిస్తున్నారు. టికెట్ ఆశించిన నేతలు తమ అనుచరులతో సమాలోచనలు చేస్తున్నారు. ఆయా అభ్యర్థిత్వాలపై పునరాలోచించాలని అధిష్టానానికి ఆల్టిమేటమ్ జారీ చేస్తున్నారు. చిచ్చు రేపిన రెండో జాబితాతో అసమ్మతి నేతల దారెటు? అన్నదానిపై సర్వత్రా చర్చనీయాంశమైంది. టికెట్ దక్కనివారు ఏం చేస్తారనే ఉత్కంఠత పార్టీ వర్గాల్లో నెలకొన్నది.

– రంగారెడ్డి, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)

## బీజేపీ, కాంగ్రెస్‌లను వదిలి..

# గులాబీ గూటికి..

రాష్ట్రాభివృద్ధి బీఆర్‌ఎస్ ద్వారానే సాధ్యం.. తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట మున్సిపల్ పరిధి, మహేశ్వరం గ్రామాల నుంచి భారీగా చేరికలు

ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, యాదయ్య, ఆనంద్, మహేశ్‌రెడ్డి, అంజయ్యయాదవ్‌ల సమక్షంలోనూ జోరుగా చేరికలు

7వ పేజీలో..

నువ్వెంత..? నీ బతుకెంత..? దమ్ముంటే కొడంగల్‌లో గెలువు

కాంగ్రెస్ పీనుగు.. 6 గ్యారంటీలతో లేస్తదా ?

ఎవరెన్ని కుయుక్తులు పన్నినా బీఆర్‌ఎస్ గెలుపును ఆపలేరు

భారీ మెజార్టీతో తాండూరులో బీఆర్‌ఎస్‌దే గెలుపు

విలేకరులతో తాండూరు ఎమ్మెల్యే పి.రోహిత్‌రెడ్డి

సెంటర్ స్ప్రెడ్‌లో..

# రేవంత్‌రెడ్డివి కాదు.. ‘రేటెంత’రెడ్డివి

నాడు ఓటుకు నోటు.. నేడు సీటుకు నోటు

కబ్జాల విచారణకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా..?

*పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ‘రేటెంత’ రెడ్డిగా మారాడు. నాడు ఓటుకు నోటు.. నేడు సీటుకు నోటు తీసుకుంటుండు.. అని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదివారం తాండూరులో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కబ్జాల విచారణకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా ?.. నువ్వెంత..? నీ బతుకెంత..? నువ్వొక బ్రోకర్, చీటర్, దమ్ముంటే కొడంగల్‌లో గెలువు చూద్దాం.. అంటూ సవాల్ చేశారు. కాంగ్రెస్ పీనుగు... 6 గ్యారంటీలతో లేస్తదా అని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా బీఆర్‌ఎస్ గెలుపును ఆపలేరని, తాండూరులో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానన్నారు.*

*- తాండూరు, అక్టోబర్ 29*





శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదవయ్య

# జన నీరాజనం

- గులాబీ దళం ఏ ఊరికెళ్లినా హారతులతో అపూర్వ స్వాగతం
- పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థుల కుటుంబ సభ్యుల ప్రచారం
- గడపగడపకూ వెళ్లి కారుగుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థన
- ప్రచారంతోపాటు సమావేశాలు, ఆశీర్వాదసభలతో ఎమ్మెల్యేలు బిజీబిజీ

లోపలి పేజీల్లో..

ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. ఆదివారం అన్ని నియోజకవర్గాల్లోనూ గులాబీ శ్రేణులతోపాటు అభ్యర్థుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఊరూరా.. ఇంటింటికీ వెళ్లి జనంతో మమేకమై ఓట్లను అభ్యర్థించారు. గులాబీ దళం ఏ ఊరుకెళ్లినా జనం నీరాజనం పట్టారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులు ప్రచారంతోపాటు సమావేశాలు, ఆశీర్వాదసభలు, ధూంధాం కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీగా గడిపారు.

– న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలోని ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్